## కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్



వీలిన గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 8: మంత్రి కేటీఆర్‌ను పెద్ద మనస్సుతో ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పవర్‌లూం, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ కోరారు. ఈ మేరకు సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాలైన సర్దాపూర్, జగ్గరావుపల్లె, పెద్దూరులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు వొజ్జల అగ్గిరాములు, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యనాయక్‌తో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. కారుకు గుర్తుకు ఓటేసి మరోసారి మంత్రి కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సెస్ డైరెక్టర్లు దిడ్డి రమాదేవి,శ్రీనివాస్, దార్నం లక్ష్మీనారాయణ, ఫ్యాక్స్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, మాజీ ఎంపీపీ జూపల్లి శ్రీనాథరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణరావు, చొక్కాల రాము, షేక్ అలీ, మేడుదుల దేవయ్య, విడుగురాళ్ల బాలరాజు, సల్లూరి తిరుపతి, తాళ్ల శ్రీకాంత్, మ్యాన రవి, సామల దాసు, కంసాల మల్లేశం, చేరాల స్వాతి, గుగులోతు రేణ, నర్మెట ప్రభుదాస్, బత్తుల వనజ, ఎండీ సత్తార్, మహమూత్, రాజు, రమేశ్, అనిల్, మహిళలు, పార్టీ నేతలు ఉన్నారు.

## మూడోసారి కేసీఆర్ సారే సీఎం కావాలే

- మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలి
- వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు



మంత్రి కేటీఆర్ లక్షకుపైగా మెజార్టీతో గెలువాలని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 8: మూడోసారి కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలని, మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలని తంగళ్లపల్లి మండలం రామన్నపల్లెలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,ప్రజాప్రతినిధులు,నేతలు ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావాలని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రజలకు అందాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మకూరి రంగయ్యయాదవ్,ఎంపీటీసీ కోడి అంతయ్య,పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, మీరాల భాస్కర్‌యాదవ్, సిలువేరి సంజీవ్, జూపల్లి శ్రీనివాస్, శ్రీశైలం, దేవయ్య, రామచంద్రం, శ్రీనివాస్, మహిళలు ,కాలనీ వాసులు ఉన్నారు.

## రామన్న గెలుపు కోసం దివ్యాంగుడి ప్రచారం



మంత్రి రామన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓ దివ్యాంగుడు 'గిఫ్ట్ ఏ స్మైల్' ద్వారా వచ్చిన స్కూటీపై ఊరూరా తిరుగుతూ ప్రచారం చేస్తున్నాడు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన జౌన రమేశ్ దివ్యాంగుడు. ఈయన పరిస్థితిని తెలుసుకున్న మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్‌రావు, మంత్రి కేటీఆర్ తన పుట్టినరోజున ఇచ్చిన పిలుపు మేరకు 'గిఫ్ట్ ఏ స్మైల్' ద్వారా మూడు చక్రల స్కూటీని రమేశ్‌కు అందించారు. కాగా సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ జౌన రమేశ్ స్కూటీపై రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తూ ముస్తాబాద్‌కు చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు రమేశ్‌ను సన్మానించారు.

\- ముస్తాబాద్, నవంబర్ 8





ముస్తాబాద్‌లో ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాళ్లు, సెలూన్‌లో కటింగ్ చేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రామన్నకు అండగా ఉందాం

- 'మానేర్'ను సజీవ జలధారగా మార్చిన కేటీఆర్
- పని చేసే నాయకుడికి పట్టం కడుదాం
- అమాత్యుడికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పిల్లి రేణుక

ముస్తాబాద్, నవంబర్ 8: అభివృద్ధి చేసే నాయకుడు మంత్రి కేటీఆర్‌కు అండగా ఉండి పట్టం కట్టాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పార్టీ ఇన్‌చార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాగా మండలంలోని పలు గ్రామాల్లో ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తొమ్మిదేండ్ల క్రితం చుక్క నీరులేక ఎండిన మానేర్ వాగు నేడు మండుటెండల్లో సైతం మత్తళ్లు దుంకుతున్నదంటే అది కేటీఆర్ ఘనతేనని ప్రజలకు వివరించారు. పల్లెలు పచ్చని పైర్లతో కళకళలాడుతూ, పచ్చదనం పరిశుభ్రతతో ఆహ్లాదకరంగా మారాయన్నారు. జిల్లా రూపురేఖలు మార్చి దేశం చూపు సిరిసిల్లా వైపు తిప్పిన మంత్రి కేటీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలను కో రారు. రైతులు, నేతన్నలు, గీతన్నలు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, వివిధ రకాల కులవృత్తుల వారికి చేయుతనిస్తున్న ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు బాపురావు, రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేరుగు యాదగిరిగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచు గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీహెచ్ నర్సింగరావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల అంజయ్య రమేశ్‌రెడ్డి, మట్టరాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 8: సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధిని చూసి మరోసారి కేటీఆర్‌ను గెలిపించుకోవాలని ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. మంగళవారం అల్మాస్‌పూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కమలాకర్‌రెడ్డి, బడే రమేశ్, చల్ల మధు, కొర్రి అనిల్, ఉచ్చిడి సుమన్, ములిగె ప్రమోద్, మెరుగు కిషన్, పెద్దూరి కిష్టయ్య, కమ్మరి కిష్టయ్య ఉన్నారు.


గంభీరావుపేట, నవంబర్ 8: ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పింఛన్ అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేసి ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామని జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ కోరారు. మండలంలోని గోరంటాలలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీడీలు చుడుతున్న మహిళలకు మ్యానిఫెస్టోతో పాటు ఆయా పథకాలపై అవగాహన కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, సురేందర్, సత్యం తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, నవంబర్ 8: బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తేనే మరిన్ని పథకాలు అమలవుతాయని జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల అన్నారు. మండలంలోని బంజేరులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ గుగులోత్ కళ, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో–ఆప్షన్ చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు మల్యాల అశోక్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, నేతలు సంతోశ్, రఫి, రవి, రమేశ్, విష్ణు ఉన్నారు.


సిరిసిల్ల రూరల్, నవంబర్ 8: తంగళ్లపల్లి మండలంలో ప్రచారంలో గులాబీ శ్రేణులు దూసుకెళ్తున్నాయి. బుధవారం తంగళ్లపల్లి, రామన్నపల్లె, చీర్లవంచ, మండెపల్లి, జిల్లెల్ల, చిన్నలింగాపూర్, కస్బెకట్కూర్, లక్ష్మీపూర్,అంకిరెడ్డిపల్లె, గోపాలరావుపల్లె తదితర గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, మీరాల భాస్కర్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, సర్పంచులు ఆత్మకూరి రంగయ్యయాదవ్, మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, మిట్టపల్లి పద్మ, జవహర్‌రెడ్డి, ముచ్చంతల కమల గోపాలరెడ్డి, జక్కుల రవీందర్, గనప శివజ్యోతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, బుస్స స్వప్న, ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, తంగళ్లపల్లి టౌన్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండిజగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సద్దరోజ, సాహెద, ఎండీ హమీద్, జగత్, జూపల్లి వెంకట్‌రావు, రాజేశ్వర్‌రావు, శ్రీవర్ధన్, రామాగౌడ్, అనిల్, శ్రీశైలం, బాపురెడ్డి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



గంభీరావుపేట: గోరంటాలలో బీడీలు చేస్తున్న మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ విజయ, సర్పంచ్ అంజమ్మ



వీర్నపల్లి: బంజేరులో మహిళలకు మ్యానిఫెస్టో వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల



సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో ప్రచారం చేస్తున్న సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మధు,సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, నేతలు



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం ఎర్రగుంటపల్లెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, జడ్పీటీసీ మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, మండలాధ్యక్షుడు రాజన్న